ప్రజాశక్తి
శనివారం 06 జనవరి 2024 5
కర్నూలు



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మకు

పాడెగట్టి నిరసన

- 25వ రోజు కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

అంగన్వాడీలు చేస్తున్న చట్టబద్ధమైన సమ్మె 25 రోజుకు చేరింది. ప్రభుత్వం అంగన్వాడీలను బలవంతంగా బెదిరించి పని చేయించుకోవాలని చూడటం మూర్ఖత్వం అని అంగన్వాడి సమ్మె జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సిఐటియు జిల్లా నాయకులు ఎం. గోపాల్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు నగర నాయకులు కె.సుధాకరప్ప, సిఐటియు కర్నూల్ ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి మారేళ్ల విజయ్, రామకృష్ణ, రఫిక్ అహ్మద్, ఎఐటియుసి కార్యదర్శి చంద్రశేఖర్లు ప్రభుత్వ దుర్మార్గ చర్యను ఖండించారు. ఈ శిబిరంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చిన తర్వాతనే అంగన్వాడీల సమ్మెలో ఉంటున్నారని, ఇది చట్టబద్ధమైన సమ్మె అని మన కోరికలు కూడా న్యాయమైనవని తెలిపారు. ఎవరి బెదిరింపులకు అదిరింపులకు లోను కావద్దని, మనోధైర్యాన్ని కల్పించారు. సమ్మె ఉధృత దశకు చేరుకుందని ఇలాంటి క్లిష్ట సమయంలో అంగన్వాడీలు ఎవరు సిడిపిఓలు, పిడిలు సూపర్వైజర్ల బెదిరింపులకు లోను కావద్దని వాళ్ళు చెప్పే తీపి కబుర్లకు నమ్మవద్దని సూచించారు. సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకుని సెంటర్లు బలవంతంగా తెరిపిస్తే ఖచ్చితంగా సెంటర్లను మూసి వేయిస్తామని హెచ్చరించారు. ఈరోజు సమ్మె శిబిరానికి హోటల్ అండ్ బేకరీ వర్కర్స్ సంఘం నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన వారి సంఘం సభ్యులు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు రవి కిషోర్ మద్దతు తెలిపారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే అంగన్వాడీల ఉద్యమం రావణ కాష్టంగా మారుతుందని జరగబోయే తీవ్ర పరిణామాలకు జగన్ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని జెఏసి నాయకులు హెచ్చరించారు. అంగన్వాడి జిల్లా అధ్యక్షులు బి.రేణుక, పద్మజ, పుష్ప, టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

కోడుమూరులో రిలేనిరాహార దీక్షలు

కోడుమూరు: కోడుమూరు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు వారు చేస్తున్న సమ్మె 25వ రోజు చేరిన సందర్భంగా రోజువారీగా రిలే నిరాహారులు దీక్షలు చేస్తామని నాయకులు అన్నారు.



కర్నూలు నగరంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మకు పాడె కటి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మూడున రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముందు శాంతియుతంగా చేసిన ధర్నాకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లనీయకుండా ఎక్కడికక్కడే అరెస్టులు చేసి అంగన్వాడీల హక్కులను కాలరాశారు. శాంతియుతంగా కూడా చేయనీయని ఈ ప్రభుత్వం పై రాబోయే రోజుల్లో ఉద్యమం పెద్ద ఎత్తున చేస్తామని తెలుపుతూ రిలే నిరాహార దీక్షలను చేశారు. కోడుమూరులో రిలే దీక్షలో అంగన్వాడి నాయకురాళ్లు అరుణ హైమావతి, గీత, హేమలత గార్లు దీక్షలో కూర్చున్నారు.

గూడూరు : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె గూడూరులో సిఐటియు ఆధ్వర్యంలో 25వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా గూడూరులో అంగన్వాడీ కార్మికులు సమ్మె శిబిరంలో సోధమ్మతో సోది చెప్పించి నిరపసన తెలిపారు. వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల్లో 25వ రోజు అంగన్వాడీలు నిరసన తెలిపారు.

సూర్యనారాయణ ఆశయ సాధనకు

అంకితమవుదాం...

- 35వ వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కార్మిక నాయకుడిగా ఎదిగి కష్ట జీవులకోసం అహర్నిశలు కృషిచేసి ప్రజల మన్నన పొందిన పి సూర్యనారాయణను హత్య చేసిన వారికి రాజకీయ సమాధి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కల్లూరు చెన్నమ్మ సర్కిల్ లోని సూర్యనారాయణ భవన్‌లో ఆయన 35 వర్ధంతి సభ సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు అధ్యక్షతన నిర్వహించారు. కె. ప్రభాకర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్, కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ మాట్లాడారు. సిమెంట్ నగర్ లోని సిమెంటు పరిశ్రమలో కార్మికుల కోసం సూర్యనారాయణ కార్మికుల పక్షాన మేనేజ్‌మెంట్‌తో రాజీలేని పోరాటాలు నిర్వహించారని అన్నారు. కార్మికుల వేతనాలు మెరుగైన సౌకర్యాల కోసం అహర్నిశలు కృషి చేశాడని వారన్నారు. పరిశ్రమకు చుట్టుపక్కల ఉండే గ్రామాలలో ప్రజాసంఘాలు ఏర్పాటు చేసి భూముల సమస్య స్థానికంగా ఉండే సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసి పటిష్టవంతమైన సంఘ నిర్మాణాన్ని ఏర్పాటు చేశారని కొనియాడారు. అనేక సందర్భాలలో దాడులు, దౌర్జన్యాలను తట్టుకొని పేద ప్రజలను కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు నడిపారన్నారు. నాటి కాంగ్రెస్ నేటి వైసిపి నాయకునిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కిరాయి గుండాలతో హత్య చేయించారని అన్నారు. ఆయన హత్య చేసినంత మాత్రాన ఆయన ఆశయాలు తెరమరుగు కాలేదని, వాటికోసం నిరంతరం పనిచేసే కార్యకర్తలు ఉన్నారని అన్నారు. హత్య చేసి 35 యేళ్లయినా సూర్యనారాయణను గుర్తుంచుకునే వందలాదిమంది ఉన్నారని, దీన్ని బట్టి ఆయన శ్రమ, కృషి, పట్టుదల నేటికీ మెదులుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాదకృష్ణ, జెఎన్.శేషయ్య, సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ , సాయిబాబా, ఆటో యూనియన్ నాయకులు కుమార్, రమణమూర్తి కల్లూరు మండల కార్యదర్శి మధు, ఓర్వకల్లు మండల కార్యదర్శి నాగన్న, సుధాకరప్ప, ఏసు, లక్ష్మీ నగర్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, కల్లూరు సిపిఎం నాయకులు జె.శ్రీను, ఎల్ఐసి నాయకులు కెవి. జనార్దన్, డివైఎఫ్ఐ నాయకులు రాఘవేంద్ర, హుస్సేన్ కార్యదర్శి గురు శేఖర్, శేషాద్రి, నరసింహులు, గోవిందు, రైతు సంఘం నాయకులు ఎ.కృష్ణ, మధు, మహిళా సంఘం నాయకులు పర్వీన్, కుమారి, ఓబులమ్మ, పాల్గొన్నారు.



ంంమాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్ రెడ్డి

జిజిహెచ్ ఊపిరితిత్తుల విభాగంలో పండ్ల పంపిణీ

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని పల్మనాలజీ విభాగంలో కీర్తిశేషులు సూర్యనారాయణ 35వ వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేయడం మంచి కార్యక్రమని ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి అన్నారు. సిఐటియు నాయకులు సూర్యనారాయణ, కార్మికుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. ఆయన మరణించినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలను చేస్తున్న సిఐటియు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళాలని సూచించారు. పల్మనాలజీ హెచ్ఒడి డాక్టర్ శ్రీకాంత్, సూర్యనారాయణ ట్రస్ట్ చైర్మన్ కె. ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి జి రామకృ, కోశాధికారి సాయి బాబా, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి టి.రాముడు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రంగారెడ్డి, కె.ప్రభాకర్ రెడ్డి, తదితరులు

3089 మందికి రూ.4.78 కోట్లు జమ

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

అర్హులై ఉండి వివిధ సంక్షేమ పథకాల కింద సంక్షేమ పథకాల లబ్ధి పొందని 3089 మంది లబ్ధిదారులకు రూ.4.78 కోట్లను వారి ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి జమ అయ్యాయని కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నవరత్నాలు ద్వైవార్షిక 5వ విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని కలెక్టర్ డాక్టర్ జి.సృజన, కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కంగాటి శ్రీదేవి, నగర మేయర్ బివై.రామయ్య వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈబీసీ నేస్తం ద్వారా 97 మంది లబ్ధిదారులకు రూ.1.45 లక్షలు, జగనన్న అమ్మ ఒడి ద్వారా 2,117 మంది లబ్ధిదారులకు రూ.3.01 కోట్లు, జగనన్న చేదోడు ద్వారా 635 మంది లబ్ధిదారులకు రూ.63.5 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. వైఎస్ఆర్ కల్యాణమస్తు/షాదీ తోఫా కింద 91 మంది లబ్ధిదారులకు రూ.75.9 లక్షలు, వైఎస్ఆర్ కాపు నేస్తం ద్వారా 8 మంది లబ్ధిదారులకు రూ.1.20 లక్షలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా 17 మంది లబ్ధిదారులకు రూ.4.08 లక్షలు, వైఎస్ఆర్ వాహన మిత్ర ద్వారా 124 మంది లబ్ధిదారులకు రూ.17.9 లక్షల లబ్ధి చేకూరిందని చెప్పారు. డిఆర్‌డిఎ పీడీ సలీం బాషా, బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, డిఎల్‌డిఒ బాలకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.



పథకాలకు సంబంధించిన చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు, మేయర్

ఉర్దూ వర్సిటీ స్థలాన్ని కాపాడాలి

- ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉర్దూ యూనివర్సిటీ స్థలం కబ్జాకు గురి కాకుండా కాపాడాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యువర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. శుక్రవారం నగరంలోని డాక్టర్ అబ్దుల్ హక్ యూనివర్సిటీని ఆవాజ్ నగర కమిటీ కార్యదర్శి, షేక్ మొహమ్మద్ షరీఫ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, వై.నగేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ,ఎస్.అబ్దుల్లాలు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు దాదాపు ఐదేళ్లలో కనీసం ఒక్క నిర్మాణం చేపట్టలేదన్నారు. ఉర్దూభాష అభివృద్ధి కోసం ,ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో , ఉర్దూయూనివర్సిటీ ఏర్పాటు కోసం 158 ఎకరాల భూమిని, రూ.100 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొంత భవన నిర్మాణాలు చోటు చేసుకున్నాయన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కర్నూలు జిల్లాలో అత్యధికంగా ముస్లిం జనాభా ఉన్నారన్నారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపి,ఎమ్మెల్యేలు , యూనివర్సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్యన్, ఆవాజ్ కమిటీ నగర ఉపాధ్యక్షులు, ఇలియాస్‌బాష పాల్గొన్నారు.



ఉర్దూ యూనివర్సిటీని సందర్శిస్తున్న ప్రజాసంఘాల నాయకులు



పట్టిబడిన కర్ణాకట మద్యంతో పోలీసులు

భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - వెల్దుర్తి

కర్ణాటక నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని ఇద్దరు వ్యక్తులను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వెల్దుర్తి సిఐ సురేష్ కుమార్ రెడ్డి సూచనలతో వచ్చిన సమాచారం మేరకు వెల్దుర్తి (క్రిష్ణగిరి ఇన్చార్జి) ఎస్ఐ పి చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరు పంచాయతీ కార్యదర్శులతో క్రిష్ణగిరి శివారులోని కొత్తపల్లి రస్తా క్రషర్ వద్ద సిబ్బందితో జీపులో వెళ్లి ఇద్దరు వ్యక్తులను, అశోక్ లైలాండ్ ట్రాలీ వాహనంలో ఉన్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బాక్సులు దించుతుండగా పోలీసులు రాగానే ఇద్దరు వ్యక్తులు వాహనాన్ని బాక్సును వదిలేసి పారిపోయారు. సిబ్బందితో పట్టుకునే ప్రయత్నం చేయగా ఇద్దరే దొరకకుండా పరారయ్యారు. వాహనాన్ని పరిశీలించగా ట్రాలీ కింది భాగంలో ప్రత్యేకంగా అరలాగా చేయించిన అమరికలో సుమారు 70 బాక్సుల జాన్ ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ 90 ఎంఎల్ టెట్రా పాకెట్స్ ఉన్నాయి. పారిపోయిన ఇద్దరు వ్యక్తుల గురించి పంచాయతీ దారులను అడగగా క్రిష్ణగిరి మండల కేంద్రానికి చెందిన బోయ హరి, బోయ చిన్న రాముడుగా గుర్తించారు. అంతట సిబ్బందితో వాహనాన్ని 70 బాక్సుల కర్ణాటక మద్యం దాని విలువ రూ.2,80,000 పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేశారు. పారిపోయిన నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని, అక్రమ కర్ణాటక మద్యాన్ని రవాణా చేసిన, నాటుసారా తయారు చేసినా, అమ్మినా ఉపేక్షించేది లేదనీ ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

తుస్సుమన్న వైఎస్ఆర్ పెన్షన్ కానుక సభ

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక మూడు వేలు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని సి బెళగల్ లో అధికార వర్గాలు సభను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఇందుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సుధాకర్, కలెక్టర్ డాక్టర్ సృజన ఆయా జిల్లా నాయకులు, జిల్లా అధికార వర్గం హాజరువుతున్నట్లు గ్రామాల్లో దండోరా వేయించారు. ఆయా పథకాలు అందుకొనే వారు తప్పనిసరిగా రావాలంటూ ఆందోళన కలిగించి ఎట్టకేలకు సభకు భారీగా రప్పించుకున్నారు. తీరా ఎవరో వస్తారని ఎదురు చూడగా గైర్హాజరు కావడంతో హాజరైన స్థానిక నాయకులు, మండల స్థాయి అధికారులే నిర్వహించడంతో సభ తుస్సుమనిపించారు. ఉదయం 10 గంటలకని వచ్చిన ప్రజలకు, మహిళలకు, పథకాలు పొందే పలువురు సుమారు 3 గంటల వరకు వేచి ఉండటంతో కనీసం నీళ్లు కూడా అందించే వారు లేక ఆకలి అంటూ హాహాకారాలు చేశారు. ఎట్టకేలకు సభలో పసలేని ప్రసంగాలతో మమ అనిపించడం శోచనీయం..

మోకాళ్లపై నిల్చుని క్లాప్‌డ్రైవర్ల నిరసన



మోకాళ్లపై నిల్చుని క్లాప్‌డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ క్లాప్ డ్రైవర్ల సమ్మె 20వ రోజున కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఓల్డ్ సిటీ సిఐటియు నగర అధ్యక్షులు డి.అబ్దుల్ దేశాయ్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ.పుల్లారెడ్డి, సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు మాట్లాడారు. కార్మికులు గత 20 రోజులుగా పెండింగ్ లో ఉన్న 12నెలల జీతాలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, పని భద్రత, వీక్లీ ఆఫ్ లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అగ్రిమెంట్ ప్రకారం రూ.18,500 జీతం ఇవ్వాలని, న్యాయమైన డిమాండ్లతో సమ్మె చేస్తుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు, ఏమాత్రం వ ట్టిం చు కో క పో వ డం దుర్మార్గమన్నారు. కర్నూలు నగరంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి గుట్టలు గుట్టలుగా దర్శన మిస్తుందని, గాలికి చెత్తంతా డ్రైనేజీకాలువలో పడి మురిగి పోయి దుర్గంధ వాసనతో దోమలకు నిలయాలుగా దోమలు విపరీతంగా పెరిగి పెరిగిపోయి విషజ్వరాల బారిన ప్రజలు పడే ప్రమాదం ఉన్నదన్నారు. కనుక ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అధికారాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి నగరాన్ని చెత్తమయంగా కాకుండా స్వచ్ఛ నగరంగా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించక పోతే ప్రజలలో ప్రభుత్వం పైన వ్యతిరేకత పెరిగి త్వరలో రాబోతున్న ఎన్నికల్లో ప్రజలు వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సిఐటియు ఓల్డ్ సిటీ ఆటో యూనియన్ నగరనాయకులు కుమార్,క్లాప్ డ్రైవర్ యూనియన్ నాయకులు రఘుశేఖర్, నరేష్, ఇస్మాయిల్ నవీన్, బాబ్జి, పరమేష్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గేదెకు వినితిని ఇచ్చి మున్సిపల్ కార్మికుల నిరసన

గూడూరు: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని 11వ రోజు గేదెకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ప్రభుత్వం ఎంతకూ స్పందించక పోవడంతో గూడూరులో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మనోహరం అధ్యక్షతన గేదెకు వినతి పత్రం ఇచ్చారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె. మోహన్ మాట్లాడుతూ... 11 రోజులుగా మున్సిపల్ కార్మికులు రోడ్లపై కొచ్చి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే మున్సిపల్ కార్మికులతో కలిసి సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు శాంతన్న, దానమన్న, లక్ష్మీదేవి, గ్రేస్ అమ్మ, గోపాల్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గేదెకు వినితిని ఇస్తున్న మున్సిపల్ కార్మికులు

పత్తికొండ సిడిపిఒను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి- పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టి కాహారాన్ని అక్రమంగా తరలిస్తున్న పత్తి కొండ సిడిపిఒను సస్పెండ్ చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ యూ నియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పత్తికొండలో అంగ న్వాడీల సమస్యలు పరిష్క రించాలని శుక్రవారం దీక్షా శిబిరం నుంచి ఐసిడిసి కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, టిఎడిఎ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా తరలిస్తున్న పౌష్టికాహారాన్ని అడ్డుకున్నారు.



సిఐటియు నాయకులు గోపాల్‌కు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

సిఐటియు నాయకులు తుగ్గలి శ్రీరాములు, కాశి విశ్వనాథ్, అంగనవాడి టీచర్లు ఆయాలు శోభారాణి, రాధా, లక్ష్మి, పద్మజ, కాంతమ్మ, నీరజ, సుజాత, విజయలక్ష్మి, సుబ్బలక్ష్మి పాల్గొ న్నారు.

సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ అస్వస్థత

సిఐటియు పత్తికొండ మండల కార్యదర్శి గోపాల్ అస్వస్థతకు గురయ్యారు. దీక్షా శిబిరం దగ్గర భోజనం ముగించుకుని విశ్రాంతి తీసుకున్న సమయంలో ఒక్కసారిగా అస్వస్థత గురయ్యారు.

ఎంపిడిఒ ఆఫీసు ఆవరణంలో జగనన్న సురక్ష క్యాంపు దగ్గరకు సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు గోపాల్‌కు ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు



అభినందన సభలో మాట్లాడుతున్న డిఇఒ రంగారెడ్డి

టెన్త్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు చర్యలు

అభినందన సభలో డిఇఒ రంగారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : టెన్త్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.రంగారెడ్డి పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆయన రెండేళ్ల సర్వీసు పూర్తి కావడంతో శుక్రవారం విద్యాశాఖ ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఒ కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి సామ్యూల్ పాల్, డిప్యూటీ డిఇఒ హనుమంతరావు, ఎంఇఒలు వినోద్ కుమార్, శ్రీను వాసులు, ఓంకార్ యాదవ్, వనజ కుమారి, డిసిఇబి కార్యదర్శి నాగరాజు, కార్యాలయ సూపరిన్‌టెన్‌డెంట్లు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రలో వైసిపి అరాచక పాలన : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో వైసిపి కొనసాగిస్తున్న అరాచక పాలనకు రాబోయే ఎన్నికలలో బుద్ధి చెప్పాలని టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కోరారు. శుక్రవారం పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో బాబు షురిటీ– భవిష్యత్తు గ్యారెంటీ, రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి గౌరు చరిత రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి.గోవింద్‌రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల నాయకులు కాంతరెడ్డి, సుదాకరయ్య, శకునాల గ్రామ నాయకులు మురళి రెడ్డి, మౌలిశ్వర్ రెడ్డి, శేఖర్,హరి, సాయి బాబా రెడ్డి, చాకలి మద్దిలేటి, సుబ్బయ్య, పాణ్యం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, మండల మైనారిటీ నాయకులు నన్నురు ఖాజా మియా తదితరులు పాల్గొన్నారు.



రెగ్యులరేజ్ చేసి పనికి తగ్గ వేతనమివ్వాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న

ప్రజాశక్తి - ఆదోని


ఆదోనిలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్ కార్మికుల సర్వీసు పరిగణనలోకి తీసుకొని రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనమివ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదోనిలోని పంపు హౌస్ నుంచి భీమాస్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం ఇవ్వాలని కోరారు. యూనిఫారం ఇవ్వాలని, మాస్టర్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 101 పద్ధతి కింద వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కోరారు. పెరిగిన నిత్యావసర ధరల ప్రకారం వేతనాలు పెంచాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, చివరి జీవితంలో సగం పింఛనుగా ఇవ్వాలని, పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని కోరారు. **ఎమ్మిగనూరు**లో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 11వ రోజుకు చేరింది. కార్మికులు మెడకు ఉరితాళ్లు వేసుకుని నిరసన చేపట్టారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు తాలూకా నాయకులు రాముడు, రంగన్న, రాజు, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్, నాగరాజు, సాల్మన్ పాల్గొన్నారు.

పనుల్లేక కూలీల వలసబాట

ప్రజాశక్తి - గోనెగండ్ల


వలస వెళ్తున్న గంజిహళ్లి కూలీలు

మండలంలో వ్యవసాయ పనులు ముగియడంతో చేసేందుకు పనుల్లేక మండలంలోని వివిధ గ్రామాల నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ సీజన్లో అరకొర వర్షాలకు రైతులు సాగు చేసిన పంటలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పూర్తిగా నష్టపోయాయి. మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ కూలీలు చేసేందుకు పనులు లేక వలస బాట పడుతున్నారు. మండలంలోని గంజిహళ్లి, బైలుప్పల, అగ్రహారం గ్రామాలతో పాటు గోనెగండ్లలోని మొట్టి వీధికి చెందిన ప్రజలు ఉపాధి కోసం గుంటూరు, విజయవాడ, ప్రకాశం, కడప జిల్లాలతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారు. శుక్రవారం గంజిహళ్లి గ్రామానికి చెందిన చెందిన 20 కుటుంబాల వ్యవసాయ కూలీలు, గోనెగండ్లలోని మొట్టివీధికి చెందిన మరో 20 కుటుంబాలు రెండు బొలెరో వాహనాల్లో మిరపకాయల కోతలకు బయల్దేరారు. వర్షాభావం వల్ల పంటలు దెబ్బతినడంతో పాటు వ్యవసాయ పనులు ముగియడంతో తాము మిరపకాయల సుగ్గికి వెళ్తున్నామని వారు తెలిపారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు : బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


మాజీ ఎమ్మెల్యే బీవీకి సమస్య తెలుపుతున్న ప్రజలు

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. శుక్రవారం 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా పట్టణంలోని 27, 29, 21, 19వ వార్డుల్లో పర్యటించారు. ఆయా వార్డుల్లోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోవు రోజుల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి రచ్చబండ ద్వారా ప్రజావేదిక నిర్వహించి ప్రజలకు వివరించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


ఆర్థిక సాయం అందిస్తున్న శ్రీనివాసులు ఆచారి

పట్టణంలోని 19వ వార్డు ఆర్‌టిసి కాలనీలో నివసిస్తున్న ముస్లిం, మైనారిటీకి చెందిన రసూల్ బాష అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే దివాకర్ నగర్‌కు చెందిన అమీర్ బాష పెరాలసిస్‌తో ఇబ్బంది పడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి 19వ వార్డు ఇన్‌ఛార్జీ శ్రీనివాసులు ఆచారి టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. టిడిపి నాయకులు డిష్ ఈరన్న, ధర్మరవి, నరేంద్ర, రామదాస్, సురేంద్ర, వెంకటేష్, మల్లేష్ పాల్గొన్నారు.

24 గంటల దీక్షలతో పోరాటం ఉధృతం

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు - 25వ రోజూ అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నేటి నుంచి విజయవాడలో చేపట్టే 24 గంటల నిరాహార దీక్షలతో సమ్మె మరింత ఉధృతం అవుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు తెలిపారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా 25వ రోజు శుక్రవారం ఎమ్మిగనూరు ప్రాజెక్టు వద్ద సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తోందని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాలను బలవంతంగా నడిపించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే, దానిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ప్రభుత్వం సమస్యను పక్కదోవ పట్టించకుండా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె 100 రోజులైనా చేయడానికి సిద్ధంగా ఉండాలని అంగన్వాడీ వర్కర్లను కోరారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడవద్దని ధైర్యం చెప్పారు. అంగన్వాడీల సమ్మెను ఉధృతం చేయడానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ముందుకు రావడంతో అభినందించారు. అలాగే సిడిపిఒ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సిఐటియు డివిజన్ అధ్యక్షులు పి.గోవిందు, అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగలక్ష్మి, శైలజ, నీరజ, పుష్పవతి, శిరోమణి, మల్లేశ్వరి, కృష్ణవేణి, సునీత, గౌసియా, సుమిత్ర, మేరీ, జయమ్మ, బండా లత, గ్రేసమ్మ, పార్వతీ, తులసి, రాగమ్మ, శంషాద్ బాను పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని అంగన్వాడీలు ప్రధాన వీధుల గుండా ర్యాలీగా తరలివచ్చి తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయం దగ్గర ధర్నాలు నిర్వహించి, బస్టాండ్‌లోని పత్తికొండ, కర్నూలు రహదారిపై మానవహారం నిర్వహించారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వీర శేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ మాట్లాడారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని కోరారు. 25 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం విచారకరమన్నారు. అంగన్వాడీ సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బందికి కేటాయించడం సరికాదన్నారు. బాలింతలకు, చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం సచివాలయ సిబ్బందితో పంపిణీ చేస్తే ఊరుకోమని అంగన్వాడీ కార్యకర్తలు హెచ్చరించారు. 'ఎంపిడిఒ డౌన్ డౌన్' అంటూ, ఎలాంటి రాతపూర్వక ఆదేశాలు లేకున్నా మౌఖిక ఆదేశాల పేరుతో సచివాలయ సిబ్బందిని తమపై రెచ్చగొట్టి ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్నారని, ఇది తగదని పేర్కొన్నారు. చట్టబద్ధంగా అధికారులు విధులు నిర్వహించాలని, దౌర్జన్యం చేయడం సబబు కాదంటూ ఎంపిడిఒకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎంపిడిఒ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాలను మాత్రమే తాను అమలు చేస్తున్నానని, ఎవరినీ ఇబ్బంది పెట్టే, కించపరిచే ఉద్దేశం లేదని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ప్రజాసంఘాల నాయకులు బాలకృష్ణ, రామాంజనేయులు, యూసుఫ్ బాష, సూరి, అంగన్వాడీ యూనియన్ నాయకులు లత, రసూల్ బీ, మాబున్నీ, విజయలక్ష్మి, రాజమ్మ, లక్ష్మీదేవి, వెంకటలక్ష్మి, ఎర్రమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు. **ఆస్పరి** సచివాలయం దగ్గర చేపట్టిన నిరవధిక సమ్మె 25వ రోజు చేరుకోవడంతో మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు. సిఐటియు, ఎఐటియుసి నాయకులు హనుమంతు, కృష్ణమూర్తి, డివైఎఫ్‌ఐ నాయకులు మురళీ, అంగన్వాడీ యూనియన్ నాయకులు రాణి, ఈరమ్మ, ప్రమీల, నాగమణి, మెహరున్, గీతా వాణి, అంజినమ్మ పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలో అంగన్వాడీల సమ్మె 25వ రోజుకు చేరడంతో 25వ సంఖ్య ఆకారంలో కూర్చొని అంగన్వాడీలు నిరసన చేపట్టారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య పాల్గొన్నారు. **ఆలూరు**లో 'జగనన్న.. నీ పాలనకు, మోసాలకు నీకో దండం' అంటూ అంగన్వాడీలు సమ్మె శిబిరంలో పొర్లుదండాలతో నిరసన చేపట్టారు. 25వ రోజు సమ్మెలో భాగంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి మాట్లాడారు. సిఐటియు నాయకులు కృష్ణ, డివైఎఫ్‌ఐ నాయకులు గోవర్ధన్, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయశ్రీ, భారతి, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **ఆదోని**లోని అంబేద్కర్ విగ్రహం నుంచి భీమాస్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, నోటీసులను దహనం చేసి నిరసన చేపట్టారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకులు వరలక్ష్మి, సరోజ, జానకి అధ్యక్షత వహించారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే అధికారులు నోటీసులు ఇవ్వడం తగదని సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఎఐటియుసి పట్టణ నాయకులు టి.వీరేష్, విజయ్ విమర్శించారు. అంగన్వాడీలపై ప్రభుత్వం, అధికారుల బెదిరింపు చర్యలు సరైనది కాదని తెలిపారు. అంగన్వాడీలు పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వానా, శారద, ఈరమ్మ పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న అంజిబాబు


దేవనకొండలో ముందు ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీలు


ఆదోనిలో నోటీసులు దహనం చేస్తున్న నాయకులు


ఆలూరులో పొర్లుదండాలు పెడుతున్న అంగన్వాడీలు


కౌతాళంలో 25 ఆకారంలో కూర్చున్న అంగన్వాడీలు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన

ప్రజాశక్తి - హాలహర్వి

రానున్న ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఎలా ఉపయోగించాలో శుక్రవారం మండలంలోని గూళ్యం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మల్లికార్జున స్వామి, ఎంపిడిఒ ఆంథోని మాట్లాడారు. ఓటును వినియోగించుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జూనియర్ అసిస్టెంట్ మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి హయాంలో పింఛన్ల జాతర : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందవరం

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతేడాది జనవరిలోనే పింఛన్ల జాతర మొదలవుతోందని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలో సర్పంచి నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచుతూ పోతున్నారని, జనవరి నుంచి రూ.3 వేల అందిస్తున్నట్లు తెలిపారు. అందరికీ సంక్షేమ పథకాలు అందడంతో ముఖ్యమంత్రి జగన్‌ను, వైసిపి ఇన్‌ఛార్జీ మాచాని వెంకటేష్‌ను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ నిత్యానంద రాజు, ఎంపిడిఒ దశరథ రామయ్య, ఎపిఎం వీరన్న, ఎస్ఐ తిమ్మయ్య, వైసిపి నాయకులు డీలర్ రాముడు, శంకరప్ప, ప్రకాష్ రెడ్డి, చాంద్ పాల్గొన్నారు. **ఆస్పరి** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్య అతిథిగా హాజరై పింఛన్లు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఆలూరు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరామ్‌ను గెలిపించాలని కోరారు. సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, సర్పంచి మూలింటి రాధమ్మ, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, సిఇఒ అశోక్, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, ఎంపిడిఒ రాణెమ్మ, సర్పంచి హరికృష్ణ, ఎంపిటిసి శ్రీరాములు పాల్గొన్నారు.


నందవరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి


ఆస్పరిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న నారాయణస్వామి

టిడిపి నాయకులు టిక్కెట్టే గ్యారంటీ లేదు..

- ప్రజలకు ఎలా గ్యారెంటీ ఇస్తారు..?
- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

టిడిపి నాయకులు తిక్కారెడ్డికి ఆ పార్టీ టిక్కెట్ రావడమే గ్యారెంటీ లేదని, ప్రజలకు ఎలా గ్యారెంటీ ఇస్తారో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్దకడబూరులో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ప్రభుత్వం అందజేస్తున్న నవరత్నాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అబద్ధాలకోరని, ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ఇక్కడి టిడిపి నాయకులు తిక్కారెడ్డికి టికెట్ రావడమే అనుమానంగా ఉందని, ప్రజలకు ఎలాంటి గ్యారెంటీ ఇస్తారో అర్థం కావడం లేదని విమర్శించారు. వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఎంపిపి బాపురం శ్రీవిద్య, జడ్‌పిటిసి రాజేశ్వరి, డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, ఎంపిడిఒ ప్రభాకర్, మాజీ ఎంపిపి రఘురాం, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బి.చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచి రామాంజనేయులు, నాయకులు రవిచంద్రారెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, తిక్కన్న పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. తాము నిరవదిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, తమ సమస్యలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సిఐటియు గౌరవాధ్యక్షులు తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు హెప్సిబా, జయమ్మ, చిట్టెమ్మ, సుకన్య పాల్గొన్నారు.

పులికనుమ నుంచి నీటిని విడుదల చేయాలి

పులికనుమ నుంచి సాగునీరు విడుదల చేయాలని సిపిఎం నాయకులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పులికనుమ నుంచి రబీ పంటలకు సాగునీరు విడుదల చేసి, మిరప, మొక్కజొన్న, ఉల్లి పంటలను కాపాడాలని కోరారు. సిపిఎం నాయకులు ఓబులేసు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


మృతదేహాన్ని సందర్శిస్తున్న అడివప్ప గౌడ్

నరసన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

- తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని వల్లూరు గ్రామంలో తలారి నరసన్న (35) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ కోరారు. శుక్రవారం తడారి నరసన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్న వయస్సులో తలారి నరసన్న మృతి చెందడం దురదృష్టకరమని తెలిపారు. తలారి నరసన్నకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారన్నారు. నరసన్న మృతి చెందడంతో తలారి ఉద్యోగం భార్యకు వచ్చే విధంగా చూడాలని కోరారు. నరసన్న కుటుంబానికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. నరసన్న అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బసవరాజ్ గౌడ్, నరసన్న, మూకన్న పాల్గొన్నారు.

సూర్యనారాయణ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సిఐటియు జిల్లా నాయకులు, సిమెంట్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక నాయకులు, బేతంచెర్ల కార్మిక ఉద్యమ నిర్మాత సూర్యనారాయణ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, డివిజన్ అధ్యక్షులు గోవిందు తెలిపారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సూర్యనారాయణ 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 1988 జనవరి 5న అప్పటి కాంగ్రెస్ నాయకులు కిరాయి గుండాలను పెట్టి సూర్యనారాయణను హత్య చేశారని తెలిపారు. సూర్యనారాయణ కార్మిక ఉద్యమాలను నిర్మించడంలో అగ్రగామిగా ఉండేవారని చెప్పారు. యుఇఐయు జిల్లా నాయకులు ఎ.నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సమాజానికి ఆదర్శ ప్రాయుడు

- విగ్రహావిష్కరణలో ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సమాజానికి ఆదర్శ ప్రాయుడని టిటిడి పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, యువ నాయకులు రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఎఐసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షులు కదిరికోట బతుకమ్మ, సమాల చార్లెస్, అడ్వకేట్స్ పార్లపల్లి జయన్న, సుంకేశ్వరి కిషోర్, ఏనుగుబాల చార్లెస్, డిటిఎఫ్ నాయకులు నాగన్న, మంత్రాలయం సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు, మంత్రాలయం తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మణిమంజరి, ఎఒ గణేష్, వికాస్ తేజ, పంచాయతీ కార్యదర్శులు ఇస్రాత్ బాషా, సుంకేశ్వరి గ్రామ విగ్రహ కమిటీ పెద్దలు స్వామినాథం, బాలస్వామి, ఏసన్న, ముక్కరన్న, పెద్ద ఆంథోని, చిన్న ఆంథోని, దేవా, రాజు, పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీతారామిరెడ్డి


విగ్రహావిష్కరణలో పాల్గొన్న తిక్కారెడ్డి

జగన్‌కు గుణపాఠం చెప్పే రోజులొచ్చాయి

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం


ప్రజలతో మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి

జగన్ అరాచక పాలనకు గుణపాఠం చెప్పే రోజులు వచ్చాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వి.తిమ్మాపురం గ్రామంలో రెండోరోజూ ఇంటింటికీ తిరిగి 'బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో పలు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కస్లర్ ఇన్‌ఛార్జీ ఎల్లా రెడ్డి, నాయకులు అబ్దుల్, రాగప్ప, హరిశ్చంద్ర రెడ్డి, కేశన్న, దావీదు, రాము, జగ్గయ్య, హనుమేష్, లింగప్ప, గోపాల్, దస్తగిరి పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

పజాశక్తి - హోళగుంద

మండలంలోని వందవాగిలి మండల పరిషత్ ప్రాథమికోన్నత కన్నడ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల పిసి ఛైర్మన్ భీమ లింగప్ప, వైసిపి నాయకులు మేలిగిరి, ప్రధానోపాధ్యాయులు హెచ్‌వై.శేషాద్రి, ఉపాధ్యాయులు కలాం బాష, ఎన్.ఈరన్న, సుమిత్రబాయి, కె.జంబునాథ, తెలుగు పాఠశాల నుంచి సుమలత, నాగవేణి పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు ప్రధానోపాధ్యాయులు శేషాద్రి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల పిసి ఛైర్మన్, వైసిపి నాయకులు మేలిగిరి విద్యార్థులకు భోజనాలు వడ్డించారు.

ఫ్యాషన్ డిజైన్‌తో మహిళలకు ఉపాధి

- ఫ్యాషన్ డిజైన్ ఇనిస్టిట్యూట్ ప్రారంభోత్సవంలో ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

నేటి సమాజంలో ట్రెండ్‌గా మారిన ఫ్యాషన్ డిజైన్ కోర్సు ద్వారా యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మణిమంజరి, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, సర్పంచి భీమయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక రామచంద్ర నగర్ కాలనీలోని శ్రీవెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాల దారిలో నూతనంగా ఏర్పాటు సుమేధ ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్‌ను జ్యోతి ప్రజ్వలనతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో శ్రీనివాస సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఢిల్లీలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం టెక్నికల్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ భాగస్వామ్యంతో సుమేధ ఫ్యాషన్ డిజైన్ ఇనిస్టిట్యూట్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అనంతరం నిర్వాహకులు సాధన మాట్లాడారు. గత 2015లో మొదట ఉడుపి జిల్లాలోని కార్కళలో ప్రారంభించి బెంగళూరు, మైసూరు, శివమొగ్గ సికారిపుర, చెన్నైలో బ్రాంచీలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల సహకారంతో, వారి పూర్వాశ్రమ తల్లిదండ్రులు మంజుల బాయి, గిరియాచార్యుల ఆశీస్సులతో ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇనిస్టిట్యూట్‌లో అనుభవం కలిగిన ఎంఎస్సీ, బీఎస్సీ అర్హత కలిగిన మహిళల ద్వారా ఈ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఆయా రంగాలను అనుసరించి రెండు నెలలు, మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం, రెండు, మూడు సంవత్సరాల కోర్సు ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని, దాని ద్వారా ప్రయివేట్ ఉద్యోగాలు చేసుకోవచ్చని చెప్పారు. ఉద్యోగ అర్హత లేని వారు బ్యాంకు రుణాలు పొంది వ్యాపారాలు చేస్తూ సొంతంగా ఉపాధి పొందవచ్చని తెలిపారు. దీని ద్వారా కుటుంబాలకు ఆర్థికంగా బలం చేకూరుతుందని చెప్పారు. వాటర్ ప్రూఫ్, హెచ్‌డి మేకప్, 3డి మేకప్, బ్రిడాల్ మేకప్, పార్టీ మేకప్, శారీ డ్రాపింగ్, హెయిర్ స్టైల్ లాంటి వాటిలో శిక్షణ ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం హాజరయిన ప్రముఖులకు శాలువా, రోజా పూలు అందజేసి సన్మానించారు. రాఘవేంద్ర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారాయుడు, వైసిపి నాయకులు గోర్కల్ కృష్ణస్వామి, పతంజలి రవికుమార్, శ్రీవెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వాహకులు పి.కవిత, ఇనిస్టిట్యూట్ లెక్చరర్ చందన పాల్గొన్నారు.


తహశీల్దార్ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న ఇనిస్టిట్యూట్ లెక్చరర్ చందన

జాతీయస్థాయి పోటీలకు 'బదినేహాల్' విద్యార్థులు

ప్రజాశక్తి - కౌతాళం

ఈనెల 5 నుంచి 7 వరకు హర్యానా రాష్ట్రంలోని గోహనాలో జరిగే జాతీయ స్థాయి డాడ్జ్‌బాల్ పోటీలకు మండలంలోని బదినేహాల్ జిల్లా పరిషత్ ఉన్నత కన్నడ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహారాజు, ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రావు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడారు. హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న మారెప్ప, షేక్షావలీలు ఈ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక ప్రజాశక్తి

- వైసిపి ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణస్వామి

ప్రజాశక్తి - ఆస్పరి

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక ప్రజాశక్తి అని వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి తెలిపారు. శుక్రవారం ప్రజాశక్తి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజల పక్షాన నిలబడే పత్రిక ప్రజాశక్తి అన్ని తెలిపారు. గాడి తప్పిన ప్రజా ప్రతినిధులను, అధికారులు, అవినీతి పరులపై వార్తలు రాసి, క్రమశిక్షణతో మెలిగేలా చేసే పత్రిక ప్రజాశక్తి అని చెప్పారు. సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, సర్పంచి మూలింటి రాధమ్మ, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, సిఇఒ అశోక్, వైసిపి కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, ప్రజాశక్తి ఆస్పరి విలేకరి మురళీ పాల్గొన్నారు. **ఆలూరు** నియోజకవర్గం చిప్పగిరిలోని తన స్వగృహంలో ఉమ్మడి జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు, చిప్పగిరి జడ్‌పిటిసి బి.విరుపాక్షి ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వైసిపి నాయకులు హనుమంతు, బాబు, వెంకటేష్, మసాలా ప్రకాష్, ప్రజాశక్తి డివిజన్ ఇన్‌ఛార్జీ డి.చంద్రశేఖర్, జర్నలిస్టులు కృష్ణ, రవి, వీరభద్ర గౌడ్ పాల్గొన్నారు.


ఆస్పరిలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి


ఆలూరులో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి





రీ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

సమ్మెను విచ్ఛిన్నం చేస్తే ఊరుకోం

- అంగన్వాడీల సమ్మెలో రాజకీయ, ప్రజా సంఘాలు హెచ్చరిక
- రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో కలసి ఉద్యమం ఉధృతం చేస్తాం



బేతంచెర్ల : నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్

ప్రజాశక్తి - విలేకరులు

పాములపాడు : అంగన్వాడీల సమ్మెను విచ్చినం చేసేందుకు కుట్ర చేస్తే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కలిపి ఉద్యమం ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం పాముల పాడులో అంగన్వాడీల సమ్మెకు సిపిఎంగా పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వారి న్యాయమైన డిమాండ్ల కోసం శాంతి యుతంగా సమ్మె గత 25 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోగా అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు వ్యవహరిస్తున్నారని ఎలాంటి బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి అంగనవాడీ టీచర్ల జీతాలు పెంచలేదని, పెరిగిన రేట్లు కనుగుణంగా వారి జీతాలు పెంచాలన్నారు. పక్క రాష్ట్రం కంటే అధికంగా ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి హామీని తుంగలో తొక్కారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వారికి రూ.26,000 వేతనం ఇచ్చి కుటుంబంలో అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చూడాలన్నారు. భూస్వాములకు, ఉద్యోగస్తులకు ప్రభుత్వ పథకాల అందుతున్నాయని, చిరు ఉద్యోగులకు అందకపోవడం దారుణం అన్నారు. అంగన్వాడీలకు గ్రాట్యూటి, రిటైర్డ్ బెనిఫిట్, తదితర డిమాండ్లను పరిష్కరిం చకుంటే మరింత ఉద్యమం ముందుకు సాగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామేశ్వరరావు, సామన్న, వెంకటేశ్వరరావు, ఎస్ ఆర్ రమణ, బాల యేసు, ఏసేపు, రమణమ్మ పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** అంగన్వాడి వర్కర్ల, ఆయాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, అందుకు చర్చలకు పిలవాలని లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధతం చేస్తామని గౌరవ అధ్యక్షులు వి. యేసు రత్నం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్లు ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో వి. ఏసు రత్నం పాల్గొని మాట్లాడారు. 25 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె చేస్తున్న ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. దున్నపోతు మీద వర్షం పడ్డట్లుగా ఈ ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల ముద్దు నిద్రలో ఉందని ఆయన విమర్శి ంచారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మలమ్మ మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు,పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకా హారాన్ని అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలులో భాగస్వాములు అవుతున్న అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు మాట్లాడుతూ వేతనాలు ఇవ్వాలన్నారు. మిగతా 6వ పేజీలో...

రైతుల సమస్యల పరిష్కారానికే రీ సర్వే

జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - అవుకు

ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై రీ సర్వే కార్యక్ర మాన్ని చేపట్టినట్లు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం అవుకు మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో రీ సర్వే పై గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డితో పాటు డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి, తాసిల్దార్ పోతుల ప్రసాద్ బాబు పాల్గొన్నారు. జగనన్న ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమంలో గ్రామంలోని రైతులు తమ సమస్యలపై 39 అర్జీలను అందించటంతో వాటి వివరాలను తెలుసుకునేందుకు గ్రామసభ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రామసభలో రైతులు అడిగిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జెసి తెలిపారు. ఈనెల 17 నుండి 21 లోపల రైతుల సమస్యలకు పరిష్కారము లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రైతులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందస్తు చర్యలు చేపట్టాలి

జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి



సెల్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికబద్ధముగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నుండి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికల్లో నమోదయ్యి ట్రైల్ నడుస్తున్న కేసుల స్థితిగతులు, జిల్లాలో గుర్తించిన అతి సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ వివరాలు, లైసెన్సుడ్ తుపాకులు, ఎన్ బి డబ్ల్యూ లు గ్రామాలకు సంబంధించిన సమాచారం, చెక్ పోస్ట్స్, ఎన్ఫోర్స్మెంట్ చర్యలు, ఇతర అంశాలను సమీక్షించి పలు సూచనలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికబద్ధముగా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్ర స్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకోని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించి, మంచి ప్రవర్తనకు బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తుపాకుల లైసెన్సులను పరిశీలించాలని, ముందస్తు సమాచారం, సమిష్టి కృషి, సమన్వయంతో మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని, తరచూ కార్డన్ సెర్చ్ నిర్వహించాలని, చెక్ పోస్టు ఏర్పాటు చేయాలని, వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలని, రౌడీ షీటర్స్ పై ఉన్న కేసులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ,పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ ను ప్రత్యేక టీంతో త్వరితగతిన ఎగ్జిక్యూట్ చెయ్యాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.

ఇచ్చిన హామీ మేరకు
రూ.3వేలకు పింఛన్ పెంపు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూరు

సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలకు పింఛన్ పెంచారని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూర్ పట్టణ నందు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ పెన్షన్ల పెంపు ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటిచ్చారంటే తప్పకుండా నెరవేరుస్తారని దానికి సాక్ష్యమే పెన్షన్ రూ.3 వేలకు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రతిపక్ష నాయకులకు కనబడడంలేదని అన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, ఎంపీడీవో మోహన్ కుమార్, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వా మి, సింగల్ విండో చైర్మన్ సురేష్,మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నూతన పింఛన్ల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు టౌన్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆత్మకూరు మండలానికి వెంకటాపురం గ్రామం చెందిన చింతల చెరువు విజయభాస్కర్ రెడ్డికి రూ.3 లక్షల రూపాయలు, శ్రీపతిరావు పేట గ్రామం చెందిన ఏ ప్రభాకర్ రెడ్డి రూ.2లక్షల రూపాయలు, ఆత్మకూరు పట్టణానికి చెందిన ప్రమీలమ్మకు రూ.2 లక్షల రూపాయలు, ఆత్మకూరు పట్టణానికి చెందిన జయమ్మకి రూ.40 వేలు, ఆత్మకూరు పట్టణానికి చెందిన న్యామతున్ బీకి రూ.30 వేలు చొప్పున మొత్తం 5 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల 70వేల రూపాయల చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాటి చ్చారంటే కచ్చితంగా నెరవేస్తారని మాకు ప్రభుత్వం ద్వారా ఈ ఆర్థిక సాయం అందించినందుకు గాను ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

9న ఆళ్లగడ్డలో చంద్రబాబు బహిరంగ సభ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నేతలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "రా కదలిరా" కార్యక్రమంలో భాగంగా ఈనెల తొమ్మిదిన ఆళ్లగడ్డ పట్టణానికి రానున్నారు. పట్టణ శివారులో ఉన్న బిబిఆర్ స్కూల్ ఎదురుగా ఉన్న మైదానంలో బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్ నాయుడుతో మాజీ మంత్రి ఫరూక్, ఉమ్మడి కర్నూలు జిల్లా ఇన్చార్జి ప్రభాకర్ చౌదరి, నంద్యాల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, గౌరు వెంకట్ రెడ్డి, శ్రీశైలం ఇన్చార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, డోన్ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, అబ్జర్వర్ పోతుల రవిలు శుక్రవారం సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. వేదిక ఎక్కడ ఉండాలి, తదితర అంశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రభాకర్ చౌదరితో పాటు పరిశీలకులు, జిల్లా నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. 25 సంవత్సరాల తర్వాత ఆళ్లగడ్డ సభ ద్వారా చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్నామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పాటు నంద్యాల పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రావాలన్నారు. టిడిపి కోఆర్డినేటర్ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఎన్నికల శంఖారావంలో భాగంగా ప్రతి పార్లమెంటులో చంద్రబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభలను నిర్వహిస్తు న్నామన్నారు. లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన అన్నారు. అనంతరం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నివాసంలో నాయకులందరూ సమావేశమై బహిరంగ సభకు ఏర్పాట్లకు సంబంధించి దిశా, నిర్దేశాలను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి, సిరివెళ్ల తెదేపా ఇన్చార్జిలు నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

పోలీస్ చర్యలను నిరసిస్తూ

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తమ సమస్యలు పరిష్కరించాలని విజయవాడ ఎస్పీడి కార్యాలయం ముట్టడికి వెళ్లుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెళ్ళానివ్వకుండా ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లలో నిర్భందించడాన్ని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఖండించారు. శుక్రవారం నంద్యాల బి ఎస్ ఎన్ ఎల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు అరెస్టులకు నిరసనగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ విజయవాడ వెళ్లకుండా ఉద్యోగులందరినీ నంద్యాల జిల్లాలోని పోలీసులు అక్రమంగా నిర్బంధించారన్నారు. సమగ్ర శిక్ష ఎస్.పి.డి కార్యాలయం ముట్టడికి విజయవాడ వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం పట్ల సమగ్ర ఉద్యోగులు తప్పు పట్టారు. సంబంధిత జిల్లా అధికారులు ఎస్పీడి కార్యాలయ ముట్టడికి వెళ్లే వారిని టెర్మినేట్ చేస్తామని, షోకాజ్ జారిచేస్తామని బెదిరించారని , అయినప్పటికీ వీటన్నిటిని ఎదిరించి నంద్యాల జిల్లా నుంచి 400 మందికి పైగా సమగ్ర శిక్ష ఎస్.పి.డి కార్యాలయం ముట్టడికి ఉద్యోగులు హాజరయ్యారని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి - ప్యాపిలి



గంగరాజు ఫైల్ ఫోటో

మండల పరిధిలోని ఊటకొండ గ్రామానికి చెందిన గంగరాజు (55) విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే శుక్రవారం గంగరాజు పొలంలో గొర్రెలు మేపుతూ వాటికీ నీళ్లు తాపెందుకు తనపొలంలో మోటర్ దగ్గరికి వెళ్లి మోటర్ వేయగా పని చేయలేదు. ఫీజ్ వేసేందుకు ప్రయత్నించగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మహేశ్వరి, కుమారుడు, కూతురు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు జలదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొర్లు దండాలతో ..
మున్సిపల్ కార్మికుల నిరసన



నంద్యాల కలెక్టరేట్ : పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలుపుతున్న కార్మికులు



నందికొట్కూరు టౌన్ : నిరసన తెలుపుతున్న కార్మికులు



ఆత్మకూరు : మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వం దిగొచ్చి తమ డిమాండ్లు పరిష్కరించేంత వరకూ పోరాటం సాగిస్తామని మున్సిపల్ కార్మికులు తేల్చి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు చేపట్టిన సమ్మె 11వ రోజుకు చేరింది. శుక్రవారం నాడు జిల్లా వ్యాప్తంగా పొర్లు దండాలతో మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. నంద్యాల పట్టణంలో మున్సిపల్ కార్మికులు సూరజ్ గ్రాండ్ వద్ద చేపట్టిన నిరసన ధర్నాలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కరాని అన్నారు. స్కిల్డ్, సెమి స్కిల్డ్, వేతనాలను జీవో నెంబర్ 7 ప్రకారం అర్హులైన వారందరికీ ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ కార్మికులతో జరుగుతున్న చర్చల్లో కార్మికుల సమస్యలపైన సానుకూలంగా చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని ఫిరోజ్ తెలిపారు. అంతకు ముందు మున్సిపల్ కార్మికులు సీఎం ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట పొర్లుదండాలు పెడుతూ జగనన్న మా జీతాలు పెంచండి- మా కుటుంబాలను కాపాడండి- మున్సిపల్ కార్మికులకు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చండి అంటూ వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి భాస్కరాచారి, నాయకులు ఆదాము, రామాంజనేయులు, నాగేశ్వరరావు, మురళి, సిద్దయ్య,లతోపాటు మున్సిపల్ కార్మికులు 100 మంది పాల్గొన్నారు. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే. మహమ్మద్ గౌస్ పాల్గొని మాట్లాడారు. కార్మికులంతా మరింత ఐకమత్యంగా పోరాటాల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు సమ్మెలో పొర్లు దండాలు పెడుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భాస్కర్ నాగేశ్వరరావు ప్రభాకర్, అబ్దుల్, బాజీద్, విజయ్ కుమార్, సోమన్న, రమణ, చంద్రకళ, శాంతమ్మ, నాగమ్మ, జయమ్మ, సల్వాది నాగన్న, వెంకటరమణ, రాజోలు, రాముడు, గురుమూర్తి, నరేష్ పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, గొడుగురాజు, జోసెఫ్, పెద్ద నాగరాజులు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం దగ్గర 11వ రోజు నిరవదిక సమ్మె చేపట్టి పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, ఆశా కార్యకర్తల మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేంద్ర, మహమ్మద్, మోహన్, గణపతి, వీరేంద్ర, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహానంది క్షేత్రంలో బహిరంగ వేలం

- రూ.2.79 కోట్ల ఆదాయం : ఇఒ



మహానంది క్షేత్రంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మహానంది

ప్రముఖశైవక్షేత్రం మహానంది పుణ్యక్షేత్రంలో శుక్రవారం నాడు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ధర్మకర్త మండలి చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో పోచ బ్రహ్మానంద రెడ్డి వసతి భవనంలో బహిరంగ వేలాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మాట్లాడుతూ కొబ్బరికాయలు పూజా ద్రవ్యాల వేలాలకు 47 లక్షల 2వేల రూపాయలు భూమా మహేష్, ఉభయ టోల్ గేట్‌ల నిర్వహణ టెండర్ రూ.ఒక కోటి 71 లక్షలు శివకుమార్ రెడ్డి, సెల్ పాయింట్ టెండర్ రూ.18 లక్షల 27వేలు టీ. మనోహర్ రెడ్డి, సాంప్రదాయ దుస్తులు టెండర్ ఎనిమిది లక్షల 50 వేలు హరినాథ్ బాబు, మరుగుదొడ్ల నిర్వహణ టెండర్ రూ.12 లక్షల 50 వేలు టి. మహాలక్ష్మి, పాదరక్షలు భద్రపరచుకొను టెండర్ రూ.16 లక్షల మూడు వేలు ఎల్. వేణుగోపాల్ రెడ్డిలు దక్కించుకున్నారని తెలిపారు. ఈ టెండర్ల ద్వారా దేవస్థానానికి రూ.రెండు కోట్ల 79 లక్షల 17 వేల 35 రూపాయలు ఆదాయం వచ్చినట్లుగా ఈవో తెలిపారు. అదేవిధంగా నవగ్రహాల వద్ద దీపాల నిర్వహణ మరియు కొబ్బరికాయలు ప్రోగు చేసుకొని హక్కు టెండరు, వాహన పూజ టెండర్లకు, టెండర్ దారలు రానందువలన వాయిదా వేసినట్లుగా ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, పాలక మండల చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ ఈవో జనార్దన్ శెట్టి, ఏ ఈ ఓ మధు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, టెండర్ దారులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

ప్రజాశక్తి ప్రజల పత్రిక

- టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

ప్రజాశక్తి పత్రిక ప్రజల పత్రిక అని టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డోన్ పట్టణంలోని నెహ్రూ నగర్‌లోని టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి నివాసంలో టిడిపి డోర్ నియోజకవర్గ ఇంచార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ప్రజాశక్తి నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల పక్షాన నిలిచిన పత్రిక ప్రజాశక్తి అన్నారు. కార్మికులు, రైతులు,ఉద్యోగులు,ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న పత్రిక ప్రజాశక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి డోన్ విలేకరి డి.గోపికృష్ణ, డోన్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థానానికి విరాళాలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానంకు శుక్రవారం నాడు పలువురు విరాళములు అందజేశారు. గో సంరక్షణ పథకానికి బెంగళూరుకు చెందిన పి.వి రవీంద్ర కుటుంబ సమేతంగా కలిసి స్వామి అమ్మ దర్శించుకుని రూ.100,001 విరాళాన్ని అందజేశారు. నిత్య అన్న ప్రసాద పథకానికి తిరుపతికి చెందిన వివిఎస్ శ్రీధర్ కుటుంబ సమేతంగా కలిసి స్వామి అమ్మ దర్శించుకుని రూ.100,116 విరాళాన్ని దేవస్థానం ఏ ఈ ఓ ఫణిదర్ ప్రసాద్‌కు దాతలు విడివిడిగా అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేసినట్లుగా దేవస్థానం అధికారులు తెలిపారు.





వివరాలు తెలుసుకుంటున్న డిసిహెచ్ఎస్

వెలుగోడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డిసిహెచ్ఎస్ తనిఖీ

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జఫరుల్లా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఆస్పత్రిలోని వార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వివిధ రకాల వైద్యసేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించి ఆస్పత్రి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనంలోకి అవసరమైన సదుపాయాలపై సిబ్బందితో ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణీల పట్ల సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారి ఆదేశించారు. ఆయన వెంట డి.డి.ఓ వేణుగోపాలకృష్ణుడు, వైద్యులు ఇక్రాం అలీ, సలీమున్నిసా, సులోచన రెడ్డి, అమూల్య తదితరులు ఉన్నారు.



బహుమతులు ప్రధానం చేస్తున్న సర్పంచ్ మాధవరం ప్రకాశం

ఆడుదాం ఆంధ్ర విజేతలకు
క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో శుక్రవారం ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ మాధవరం ప్రకాశం టీ షర్టులను, క్యాప్‌లను, బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆలోచనతో మంచి విద్యను అభ్యసించి ఉన్నత పదవులు సాధించాలని అన్నారు. తల్లిదండ్రులకు గురువులను గౌరవించి గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లింగయ్య, వ్యాకాస జిల్లా నాయకులు ఎం కర్ణ, రైతు సంఘం నాయకులు రసూల్, వార్డు మెంబర్ ఏసన్న, పాణ్యం రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నిర్ణయాలను సమర్థించే పార్టీలను ఓడించాలి

- సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్

ప్రజాశక్తి - పాములపాడు

బిజెపి నిర్ణయాలను సమర్థించి అమలు పరిచే రాజకీయ పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం పాములపాడు సిపిఎం మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో సామ్రాజ్యవాద దేశమైన అమెరికా జరుగుతున్న యుద్ధంలో అమెరికా కుట్ర ఉందన్నారు. పాలస్తీనా దేశంలో 22 వేల మంది మరణించారని అందులో ఎనిమిది వేల మంది చిన్న పిల్లలు ఉన్నారన్నారు. సామ్రాజ్యవాద దేశాన్ని ప్రపంచ దేశాలు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసి ప్రజా వ్యతిరేకమైన ఎలక్షన్ కమిటీ, టెలికాం బిల్లులు బిజెపి ఆమోదించిందని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అన్నారు. రాజ్యాంగాన్ని భంగ పరిచే విధంగా ఈ ఎలక్షన్ కమిటీ ఉందన్నారు. ఎలక్షన్ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రతిపక్షాలకు స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాక బిజెపి అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని తమ రాజకీయాలకు ఉపయోగించుకునే వ్యవహరిస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలపై ఈడి, సిబిఐ దాడులు నిర్వహించి ప్రతిపక్ష నాయకులను కేంద్రం బెదిరింపులకు గురిచేస్తుందన్నారు. బిజెపి విధానాలను ఎండగట్టేందుకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వివిధ కార్మిక సంఘాలు తమ హక్కుల కోసం పోరాటం నిర్వహిస్తుంటే వారి సమ్మెలను విరమింప చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. బిజెపి నిర్ణయాలను సమర్థించే పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడగొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రామేశ్వరరావు, మండల కార్యదర్శి సామన్న, నాయకులు వెంకటేశ్వర్లు, రమణమ్మ, బాల యేసు, ఎస్సార్ రమణ, ఏసేపులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్

క్రీడా పోటీల్లో శ్రీ రామకృష్ణ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినులు గత 3 రోజుల నుండి కర్ణాటక రాష్ట్రంలోని విశ్వేశ్వరయ్య యూనివర్సిటీ (బెలగావి) లో జరిగిన ఏఐయు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాడ్మింటన్ ఫర్ ఉమెన్స్ పోటీలలో రాయలసీమ యూనివర్సిటీ తరుపున పాల్గొని తృతీయ స్థానాన్ని కేవసం చేసు కున్నారు. ఈ సందర్భంగా కళాశాల స్పోర్ట్స్ మేనేజర్ జి హేమంత్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు దేశవ్యాప్తంగా 96 యూనివర్సిటీల నుండి క్రీడాకారులు పాల్గొని వారి ప్రతిభ కనబరిచారని అందులో శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల (రాయలసీమ యూనివర్సిటీ) విద్యార్థులు హోరాహోరీగా జరిగిన సెమీ ఫైనల్‌లో నైపుణ్యంగా ప్రదర్శించారని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాలలో రాయలసీమ యూనివర్సిటీ మాత్రమే విజేతగా నిలిచిందని తెలిపారు. కళాశాల చైర్మన్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినులు సిహెచ్ఎస్ఆర్ ప్రణవి, మట్టే ఆకాంక్ష, నమ్మి జాహ్నవి, జీవీ . సిందు ప్రియ, ఫరిహ శెరీన్,కర్ణాటక రాష్ట్రంలోని విశ్వేశ్వరయ్య యూనివర్సిటీ (బెలగావి)లో జరిగిన ఏఐయు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ బాడ్మింటన్ ఫర్ ఉమెన్స్ పోటీలో తృతీయ స్థానాన్ని దక్కించుకోవడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. ఇటువంటి సామర్థ్యాలు కనపరిచిన క్రీడాకారులను స్పోర్ట్స్ మేనేజర్ జి. హేమంత్ రెడ్డిని, అభినందించారు. అంతకుముందు రాయలసీమ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శివ కిషోర్ మాట్లాడారు.



క్రీడాకారులను అభినందిస్తున్న హేమంత్ రెడ్డి

సూర్యనారాయణ ఆశయ సాధనకు కృషి : సిఐటియు

ప్రజాశక్తి - బేతంచెర్ల

కార్మికుల ఆశాజ్యోతి శ్రమజీవి పి. సూర్యనారాయణ ఆశయాలను సాధిద్దామని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిపిఎం బేతంచెర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, నాయకులు బి. రామాంజనేయులు, సిఐటియూ మండల కార్యదర్శి రహంతుల్లా, అంగన్వాడి ఎస్ గుల్జార్ బి, న్ కె. నాగలక్ష్మి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఏం మధుశేఖర్, జీపు, కారు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి. కృష్ణమూర్తిలు పేర్కొన్నారు. పి సూర్యనారాయణ 36వ వర్ధంతి శుక్రవారం నాడు బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ కార్యలయంలో బి రామాంజనే యులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పి .సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మండలంలోని సిమెంట్ నగర్ గ్రామంలో పి సూర్యనారాయణ సమాధిపై పూలమాలలు వేసి స్తూపం దగ్గర నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యనారాయణ బేతంచర్ల మండలంలో నిర్వహించిన పోరాటాలు నిర్మించిన ప్రజాసంఘాలు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తూ, అహర్నిశలు కార్మికుల కోసం ఆయన పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ అంగన్వాడి, ఆశ, బిల్డింగ్ వర్కర్స్, హమాలి వర్కర్స్, నాయకులు కే. రామకృష్ణ, నారాయణ, విష్ణు, శ్రీనివాస్ రెడ్డి, షఫీ, రామచంద్రుడు, దస్తగిరి, మద్దిలేటి రాముడు భాష రాజేశ్వరి, మేరీ, అనూష, అంజనమ్మ, శివలక్ష్మి, రాధమ్మ, రమాదేవి, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



సూర్యనారాయణ చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జిని కలిసిన దాట్ల శ్రీరాములు యాదవ్

ప్రజాశక్తి - బనగానపల్లె

బీసీవై పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాట్ల శ్రీరాముల యాదవ్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్యం ఠాకూర్‌ను కలిశారు. శుక్రవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీలోకి వైయస్ షర్మిలమ్మ రావడం వల్ల కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని శ్రీరాములు యాదవ్ తెలిపారు.

ద్వైవార్షిక నగదు ద్వారా జిల్లాకు రూ.4.02 కోట్లు జమ

- 2,585 మంది లబ్ధిదారులకు లబ్ధి

- మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారులు హబీబుల్లా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ది పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.4.02 కోట్లు జమ చేశామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా తెలిపారు. శుక్రవారం నవరత్నాలు-ద్వైవార్షిక నగదు పంపిణీ కార్యక్రమం ద్వారా ఆగస్టు 2023 నుండి డిసెంబరు 2023 వరకు సంక్షేమ పథకాలకు సంబంధించి వివిధ కారణాల చేత లబ్ది పొందని 68,990 మంది అర్హులకు రూ.97.76 కోట్ల రూపాయలను నేడు తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారుతో పాటు ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఖాజీ మౌలానా అబ్దుల్ కలామ్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పుల్లయ్య, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా మాట్లాడుతూ నవరత్నాలు ద్వారా వివిధ సంక్షేమపథకాలకు సంబంధించి ఆగస్టు 2023 నుండి డిసెంబరు 2023 వరకు అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ది పొందని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 2,585 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రు.4.02 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేసారన్నారు. ఇందులో భాగంగా అమ్మఒడి కార్యక్రమం కింద 1616 మంది లబ్ధిదారులకు రూ.2.30 లక్షలు, జగనన్న చేదోడు కార్యక్రమం కింద 614 మంది లబ్ధిదారులకు రూ 6.14 లక్షలు, ఈబీసీ నేస్తం కింద 163 మంది లబ్ధిదారులకు రూ.2.44 లక్షలు, వైయస్సార్ కళ్యాణమస్తు, షాధి తోఫా కింద 88 మంది లబ్ధిదారులకు 7.42 లక్షలు, వైయస్సార్ కాపు నేస్తం కింద 27 మంది లబ్ధిదారులకు 4.04 లక్షలు, వైయస్సార్ వాహన మిత్ర కింద 77 మంది లబ్ధిదారులకు 7.70 లక్షలు వెరసి మొత్తం రు.2,585 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.4.02 కోట్లు జమ చేసిన్నట్లు హబీబుల్లా వివరించారు. అనంతరం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా , ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఖాజీ మౌలానా అబ్దుల్ కలామ్,ఈ బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, డిఆర్డిఏ పీడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, తదితరులు లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.



చంద్రబాబును కలిసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే బీసీ

ప్రజాశక్తి - బనగానపల్లె

'రా.. కదిలి రా..' సమర శంఖారావంలో భాగంగా కనిగిరి పట్టణంలో బహిరంగ సభకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పుష్పగుచ్చి స్వాగతం పలికారు. కనిగిరిలో సభలో బీసీ పాల్గొని చంద్రబాబును కలిశారు.



వైసిపి నాయకులతో చర్చిస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని జరుగుతున్న అభివృద్ధి పనులను ద్వారా త్వరగా పూర్తి చేయా లని వైసిపి రాష్ట్ర యువజన అధ్యక్షులు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మండల నాయకులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రం పగిడ్యాలలో మాజీ జెడ్పిటిసి, వైసీపీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి నివాస వైసిపి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులను త్వరధిగా పూర్తి చేయాలన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఎలా జరుగుతున్నాయని నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవెంతుర్ల సర్పంచిగా సిరియపురెడ్డి లక్ష్మీదేవి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల



మండలంలోని పెద్దవెంతుర్ల గ్రామ సర్పంచ్‌గా ఉప సర్పంచ్ సిరియపురెడ్డి లక్ష్మీదేవికి పదవీ బాధ్యతలు అప్పగించినట్లు ఎంపీడీవో సాయి కృష్ణ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో సాయి కృష్ణ మాట్లాడుతూ పెద్దవెంతుర్ల సిరియపు రెడ్డి పద్మాంజలి అనారోగ్య కారణాలతో సర్పంచి పదవికి రాజీనామా చేయడంతో లక్ష్మీదేవికి సర్పంచ్ పదవీ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

శాంతియుతంగా సమ్మె చేసుకోవాలి

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

మున్సిపల్ కార్మికులు శాంతియుతంగా సమ్మె చేసుకోవాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ సూచించారు.శుక్రవారం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షతన ఏఐటీయూసీ, సీఐటీయు కార్మిక నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నందున ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా సమ్మె చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమ్మె రీత్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వాటర్, స్ట్రీట్ లైట్స్,శానిటేషన్ కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని,ఇబ్బంది కలిగించకుండా శాంతి యుతంగా సమ్మె చేసుకోవాలని కార్మిక ప్రతినిధులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,డిఈ రసూల్,ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడుతున్న చైర్మన్ సప్తశైల రాజేష్



భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

చంద్రబాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

నారా చంద్రబాబు నాయుడు వల్లనే రాష్ట్రంలోని ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఆత్మకూరు పట్టణంలోని సాయిబాబా నగర్ కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోలోని పలు పథకాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని రాబోవు ఎన్నికల్లో ప్రజలు టిడిపిని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్, కార్యదర్శి ఆదిలాపురం భాష నాయకులు పెద్దన్న, నాగూర్ ఖాన్, సుబ్బరాజు, న్యాయవాదులు వెంకటేశ్వర్లు, రవికుమార్, శివప్రసాద్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు దుస్తులు పంపిణీచేస్తున్న నంద్యాల డిఎస్పి

బ్లైండ్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

బ్లైండ్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 215వ జన్మదిన వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో స్పందన బ్లైండ్ పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలలో భాగంగా దివ్యాంగులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల డి.ఎస్.పి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు లూయిస్ బ్రెయిలీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్పందన బ్లైండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, రోటరీ క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి, మధుర స్వీట్ అధినేత లింగారెడ్డి, దివ్యాంగుల సంఘం నాయకులు జహీరుద్దీన్, మరియదాసు,గుర్రప్ప, రమేష్, కిరణ్ కుమార్,ఎల్లయ్య, నబి రసూల్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి

బాలికలు చదివి రాణించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-డోన్

బాలికలు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాల్లో రాణించాలని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం. వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ మండలం,లోని ఉడుములపాడు నందు గల కేజీబీవి పాఠశాల నందు డోన్ మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి వారోత్సవాలు నిర్వహించారు.కేజీబీవి పాఠశాల ఆవరణంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జోషి,యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి,పూర్వ జిల్లా గౌరవా ధ్యక్షులు బాబు,జిల్లా కార్యదర్శి బివై సుబ్బారాయుడు, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ లు సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలను తిరస్కరించారని మూఢనమ్మకాలను నమ్మరాదని కోరారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ జోషికి శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత,లక్ష్మీ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ గాజులపల్లెలో జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని ఆర్. యస్. గాజులపల్లె గ్రామంలోని చెంచుకాలనిలో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం తహశీల్దార్ జనార్దన్ శెట్టి, ఎంపిడిఓ శివ నాగజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. చెంచుకాలనిలోని గిరిజనులందరికి పక్క ఇళ్ళు, ప్రతి ఇంటికి మంచి నీటి కొళాయి, గ్రామ గ్రామనికి రహదారుల నిర్మాణము, ప్రతి ఇంటికి విద్యుత్, అందరికి విద్యా నాణ్య మైన విద్య, నైపుణ్య వికాసం, అందరికి ఆరోగ్యం, అందరికి పౌష్టిక ఆహారము, జీవనోపాదులు మెరుగు పరుచడం, ప్రచార సాధనలా సౌకర్యలు తదితర అంశాలపై చర్చించారు.



నంద్యాల కలెక్టరేట్ : మాట్లాడుతున్న సిఐటియూ వి. ఏసు రత్నం



ఆత్మకూర్ : సెల్ ఫోన్లు చీరలు పెట్టి పూజలు నిర్వహిస్తున్న అంగన్వాడీలు



ఆర్థిక సాయం అందజేస్తున్న బిసి ఇందిరా



చాగలమర్రి : కొంగు దండాలతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

5వ పేజీ తరువాయి..

ఈ కార్యక్రమం లో జిల్లా నాయకు రాలు నాగరాణి, ప్రాజెక్టు కార్యదర్శి సునీత, నాయకురాళ్లు రాజ్యలక్ష్మి, సావిత్రీ, వెంకటమ్మ వెంకటరమణమ్మ, రాములమ్మ, లక్ష్మీనారాయణమ్మ, హరిత, మధర్ బీ,శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు, చీరలకు పూజ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణధీర్‌లు మాట్లాడారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు సుధారాణి, లక్ష్మి, ప్రియాంక, రవణమ్మ, అరుణ, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత, సీఐటీయు నాయకులు సురేంద్ర, మహమ్మద్, గణపతి, మోహన్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు అంగన్వాడీలు రోడ్డుపైన పొరలు దండాలను చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ కె నాగలక్ష్మి, గుల్జార్ బి మాట్లాడుతూ మహిళా కార్మికులు ఎన్ని రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దారుణం అన్నారు. **కొత్తపల్లి :** ప్రభుత్వ జీవో ప్రతులను కొత్తపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం మండల

సమ్మెను విచ్ఛిన్నం చేస్తే ఊరుకోం

నాయకురాలు నాగమణి, రమణమ్మ, శ్రీదేవి, ఏపీ వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు మాట్లాడారు. **వెలుగోడులో** తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా మోకాళ్లపై కూర్చుని, పొర్లు దండాలతో అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వి. నాగమోహన్, అంగన్వాడి సెక్టార్ నాయకురాలు భాగ్యలక్ష్మి, తులసమ్మ, రమణమ్మ, అనిత, కుమారి మాట్లాడారు. **జూపాడుబంగ్లా మండలంలో** తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. నాయకురాలు వెంకటరమణమ్మ, ప్రసన్న, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఎం కర్ణ, సిఐటియు నాయకులు పద్మావతి హాజరై మాట్లాడారు. **బండి ఆత్మకూర్:** తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వసంత ఆనందమ్మ వెంకటరమణమ్మ శ్యామల ఆధ్వర్యంలో కోలాటం తో నిరసన చేశారు. సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు పట్టణంలో** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమ్మెను కొనసాగించారు. కార్యక్రమంలో నాయకురాలు మదార్ బి, శైలజ, వెంకట లక్ష్మమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గుత్తి నరసింహులు, సిఐటియు నాయకులు పద్మావతి, వసంత, నాగమణి, వై పద్మావతి, సంజమ్మ, ఏఐటీయూసీ నాయకులు చంద్రకళ వహీదా ఇందుమతి తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీలు నిరసన తెలిపారు. పగిడ్యాల గ్రామం వైసిపి మండల కన్వీనర్ మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి నివాసానికి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వచ్చినట్లు సమాచారం తెలుసుకున్న అంగన్వాడీలు ర్యాలీగా వచ్చి సిద్ధార్థ రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు రాగా అంతలోనే బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వెళ్లిపోవడంతో అంగన్వాడీ కార్యకర్తలు నిరాశ చెందారు. అక్కడే ఉన్న మండల వైసీపీ కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డికి అంగన్వాడి కార్యకర్తలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత 25 రోజుల నుంచి నిరాహార దీక్షలు ధర్నాలు చేస్తున్నా.. ముఖ్యమంత్రి పట్టించుకో వడంలేదని జగన్ లాంటి ముఖ్య మంత్రిని ఎప్పుడూ చూడలేదని మండిపడ్డారు. **రుద్రవరం :** తాసిల్దార్ కార్యాలయం ఎదుట 25వ రోజు అంగన్వాడీల సమ్మె కొనసాగినది. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా అంగన్వాడీలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, సిఐటియు, అంగన్వాడి నాయకురాలు మనోజ, పద్మ, రాజ్యలక్ష్మి, రాఘవేంద్రమ్మ, బీబీ, తిరుపాలమ్మ, రాణి, భూలక్ష్మి తదితరులు మండలంలోని టీచర్లు అందరూ పాల్గొన్నారు. **మహానంది :** తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పొర్లు దండాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ జ్యోతి ఉషారాణి, గౌరీ,చండీ దేవి తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. అంగన్వాడి నాయకులు డి.సుబ్బమ్మ, సిఐటియు జిల్లా నాయకులు జి.నాగమణి, మండల నాయకులు లక్ష్మీ కుమారి పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ కంటే అంగన్వాడీలకు జీతం ఎక్కువ ఇస్తా అని ప్రగల్బాలు పలికారన్నారు. ఎమ్మెల్యేలు, నాయకులు అంగన్వాడీ వర్కర్స్‌ని తిట్టడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, టిడిపి ప్రచార కార్యదర్శి ఎం శివరామిరెడ్డి, చిన్నపరెడ్డి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు సమ్మెలో సిఐటియు జిల్లా నాయకులు పి దావీదు పాల్గొని మాట్లాడారు.